నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

బుధవారం 4 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 4, 2023 | MAHABUBABAD | పేజీలు : 12 PAGES


## అభివృద్ధి చేసిన పార్టీకే పట్టం కట్టాలి

- కాంగ్రెస్, బీజేపీని నమ్మి ఓటు వేయొద్దు
- సీఎం కేసీఆర్ పాలనలోనే గ్రామాల్లో సకల సౌకర్యాలు
- ఎవరెన్ని చేసినా మళ్లీ బీఆర్ఎస్‌దే గెలుపు
- మైనార్టీలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం
- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

8లో



లబ్ధిదారులకు కుట్టుమిషన్లను అందిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బతుకమ్మ పండుగొస్తుందంటే ఆడబిడ్డలకు కొండంత సంబురం. ఎప్పటిలాగే ఈ సారి కూడా వారికి కానుక అందించేందుకు రాష్ట్ర సర్కారు అన్ని ఏర్పాట్లు చేసింది. సిరిసిల్ల, పోచంపల్లి ప్రాంతాల్లోని నేత కార్మికులతో 16 రంగులు, 195 డిజైన్లతో ఎంతో నైపుణ్యంతో తయారు చేసిన చీరెలను సిద్ధం చేసి జిల్లాలకు సరఫరా చేసింది. అధికారుల లెక్కల ప్రకారం జిల్లాలో 2,64,240 మంది ఆడబిడ్డలకు చీరెలు పంపిణీ చేయాలని జిల్లా యంత్రాంగం గుర్తించగా, ఇప్పటికే చీరెలు జిల్లాకు చేరాయి. కాగా, బుధవారం నుంచి వీటిని పంపిణీ చేసేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తిచేసింది. సీరోలు మండలం రేకులతండా గ్రామంలో డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, నెల్లికుదురు మండలంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.

- మహబూబాబాద్, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ)




# ఆడబిడ్డలకు సర్కారు సారె

2లో

నేటి నుంచి పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు



- 16 రంగులు, 195 డిజైన్లు
- సిరిసిల్ల, పోచంపల్లి నేత కార్మికులతో తయారీ
- మొత్తం 2,64,240 మంది మహిళలు అర్హులు
- రేకులతండాలో ప్రారంభించనున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్, నెల్లికుదురులో ఎమ్మెల్యే శంకర్‌నాయక్..

## దేవరుప్పల.. బీఆర్ఎస్‌కు కంచుకోట

- అభివృద్ధిలో ముందు వరసలో నిలుపుతా..
- నన్ను నమ్మి పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన ప్రాధాన్యత
- కొలుకొండలో కాంగ్రెస్‌కు కాలం చెల్లింది
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- కాంగ్రెస్, టీడీపీల నుంచి బీఆర్ఎస్‌లో భారీగా చేరిక

8



బీఆర్ఎస్‌లో చేరిన వారితో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

విభజన చట్టంలో పేర్కొన్న బయ్యారం ఉక్కుఫ్యాక్టరీకి కేంద్రం ప్రభుత్వం ఉరేసింది. పరిశ్రమ ఏర్పడితే ఉద్యోగాలొస్తాయని దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న స్థానిక యువత ఆశలపై నీళ్లు చల్లింది. తొమ్మిదేళ్లుగా ఈ అంశంపై కనీసం నోరుమెదపని కేంద్రం తీరుపై తెలంగాణ ప్రజలు మండిపడుతున్నారు. మూడు రోజుల క్రితం మహబూబ్‌నగర్ పర్యటనలో, మంగళ వారం నిజామాబాద్ పర్యటనలో ప్రధాని బయ్యారం అంశాన్ని ప్రస్తావిస్తారని తెలంగాణ ప్రజానీకం ఎంతో ఆశగా ఎదురు చూసినా నిరాశే మిగిలింది. ఈ క్రమంలోనే రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ట్విట్టర్ ద్వారా ప్రధానమంత్రికి ప్రశ్నలు సంధించారు. 'మా కాజీపేట కోచ్‌ఫ్యాక్టరీకి ప్రాణం పోసెదెప్పుడు..? మా బయ్యారం ఉక్కు కర్మాగారం నిర్మించేదెప్పుడు...? మా పాలమూరు ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా దక్కేదెప్పుడు.....? అంటూ సూటిగా ప్రధానికి ప్రశ్నించారు.

- బయ్యారం, అక్టోబర్ 3

# ఉక్కు ఫ్యాక్టరీకి ఉరి?

- బయ్యారం స్టీల్ ప్లాంట్‌పై నోరు మెదపని ప్రధాని మోదీ
- విభజన హామీని నెరవేర్చడంలో కేంద్రప్రభుత్వం విఫలం
- పరిశ్రమ కోసం తొమ్మిదేళ్లుగా నిరీక్షణ
- కేంద్రం తీరుపై తెలంగాణ ప్రజల మండిపాటు
- ప్రధాని నిజామాబాద్ పర్యటనతో చర్చనీయాంశంగా అంశం
- మా బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని నిర్మించేదెప్పుడంటూ ట్విట్టర్ వేదికగా ప్రధానికి మంత్రి కేటీఆర్ సూటి ప్రశ్న

IV



## అభివృద్ధి, సంక్షేమంలో మనమే నంబర్‌వన్

రాష్ట్రంలోని ప్రతి గడపకూ అందుతున్న సంక్షేమ ఫలాలు



గార్లలో యువతకు క్రీడాసామగ్రి పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే హరిప్రియానాయక్

- త్వరలోనే 650 మందికి గృహలక్ష్మి పథకం వర్తింపు
- ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్
- 20 గ్రామ పంచాయతీల్లో యువతకు క్రీడాసామగ్రి పంపిణీ

8వ పేజీలో..